HICON SERIES

CLASS 5 TERM-1

# తెలుగు భారతి

LESSON 7






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 2

# 7. కవిత్రయం (సంభాషణ)

మమత : తాతయ్యా ! ఇవాళ ఆదివారం కదా ! మమ్మల్ని ట్యాంక్‌బండ్‌కు తీసుకుని వెళ్లవూ !

మాధవి : అవును తాతయ్యా ! ట్యాంక్‌బండ్ మీద ఎన్నో విగ్రహాలు ఉన్నాయట కదా ! వాటిల్లో కొందరు కవుల విగ్రహాలు కూడా ఉన్నాయట. వాటిని చూడాలని ఉంది తాతయ్యా !

తాతయ్య : అవును, ట్యాంక్‌బండ్ మీద ప్రముఖుల కాంస్య విగ్రహాలు మనకు ఎన్నో కనబడతాయి.

మాధవి : చెల్లాయ్ ! ట్యాంక్‌బండ్ మీద నుండి చూస్తే మనకు హుస్సేన్ సాగర్‌లో బుద్ధుని విగ్రహం కనబడుతుందట.

మమత : నాకు కూడా ఆ విగ్రహాలను చూడాలని ఉంది. తాతయ్యా ! తప్పకుండా మమ్మల్ని ట్యాంక్‌బండ్‌కు తీసుకుని వెళతారు కదూ !

తాతయ్య : ఆ ! ఆ ! అక్కడికే వెళ్దాం ! తయారవ్వండి.



మమత : అబ్బ ! చల్లటి గాలి ! ఎంత హాయిగా ఉందో ! అటు చూడక్కా ! హుస్సేన్‌సాగర్‌లో పడవలు తిరుగుతున్నాయి.

మాధవి : బుద్ధుని విగ్రహం కూడా కనబడుతోంది.

మమత : అమ్మో ! ఎంత ఎత్తుగా ఉందో !

తాతయ్య : ఆ ! ఆ ! పిల్లలూ ! అది సరే కాని, జాగ్రత్త ! రోడ్డు పక్కన నడవండి. బస్సులు వేగంగా వస్తున్నాయి.

మమత : అలాగే తాతయ్యా !

మాధవి : తాతయ్యా ! ఇక్కడ వరుసగా అందంగా విగ్రహాలు కనబడుతున్నాయి.


తాతయ్య : పిల్లలూ ! మొదటి విగ్రహం చూశారా ?

మాధవి : ఓ ! శాలివాహనుని విగ్రహం ఇది !
ఈయన గుఱ్ఱం ఎక్కి సవారీ చేస్తున్నాడు.

తాతయ్య : ఆంధ్ర దేశాన్ని పాలించిన రాజులలో శాలివాహనుడు ముఖ్యుడు.
ఇతని పేరుతో ఒక శకం కూడా ఉంది.

మమత : తరువాత విగ్రహం చూద్దామా ? అక్కయ్యా !

మాధవి : ఇది నన్నయ్య భట్టు విగ్రహం.



మమత : ఈయన కూర్చుని ఏదో వ్రాస్తున్నాడే !

తాతయ్య : అవును మమతా ! ఈయన ఆంధ్ర మహాభారతం వ్రాశాడు. "తింటే గారెలే తినాలి. వింటే భారతమే వినాలి." అన్న సామెత విన్నారు కదా. మహాభారతాన్ని సంస్కృతంలో వేదవ్యాసుడు వ్రాశాడు. నన్నయ్య, తిక్కన, ఎర్రాప్రగడలు మహాభారతాన్ని తెలుగులోకి అనువదించారు.

మాధవి : నన్నయ్య ఎక్కడ ఉండేవాడు తాతయ్యా ?

తాతయ్య : నన్నయ్య రాజమహేంద్రవరంలో రాజరాజనరేంద్రుని ఆస్థానంలో ఉండేవాడు. ఆ రాజు కోరిక మేరకు సంస్కృతభారతాన్ని నన్నయ్య తెలుగులో వ్రాశాడు. ఈయన ఆది, సభాపర్వాలను, అరణ్యపర్వంలో కొంతభాగాన్ని వ్రాశాడు. నన్నయ్యను తెలుగులో 'ఆదికవి' అంటారు.

మమత : ఆయనకు వాగమశాసనుడు అనే బిరుదు కూడా ఉన్నది. నన్నయ్య 11వ శతాబ్దంవాడు.

తాతయ్య : తరువాత విగ్రహం చూడండి పిల్లలూ!

మాధవి : ఈ విగ్రహం క్రింద 'తిక్కన సోమయాజి' అని వ్రాసి ఉంది.



తాతయ్య : తిక్కన యజ్ఞం చేశాడు. అందువల్ల ఆయనను సోమయాజి అంటారు. తిక్కన నెల్లూరును పాలించిన మనుమసిద్ధి రాజు వద్ద మంత్రిగా ఉండేవాడు. ఈయన 13వ శతాబ్దం వాడు. మంత్రాంగం చేయడంలోనే కాకుండా కవిత్వం వ్రాయడంలో కూడా దిట్ట. ఈయన భారతంలో ఎక్కువ భాగం రచించాడు.

మమత : తిక్కన ఏ పర్వాలు వ్రాశాడు?

తాతయ్య : మహాభారతంలో విరాటపర్వం మొదలు పదిహేను పర్వాలు వ్రాశాడు. ఆయనకు 'కవిబ్రహ్మ' 'ఉభయ కవిమిత్రుడు' అనే బిరుదులు ఉన్నాయి.


మాధవి : తిక్కన ఇంకా ఏమైనా వ్రాశాడా తాతయ్యా?

తాతయ్య : తిక్కన నిర్వచనోత్తర రామాయణం అనే మరో కావ్యం వ్రాశాడు.

మాధవి : మరి తాతయ్యా! నన్నయ్య అరణ్య పర్వంలో సగం మాత్రమే వ్రాశాడని చెప్పావు. మిగిలిన భాగం ఎవరు వ్రాశారు?

తాతయ్య : నీకు బాగా గుర్తుంది మాధవీ ! భారతంలో అరణ్యపర్వంలో మిగిలిన భాగాన్ని ఎఱ్ఱన రచించాడు. ఇలా ఎఱ్ఱన కూడా భారత రచనలో పాలు పంచుకున్నాడు. అదిగో చూడండి పిల్లలూ ! ఎఱ్ఱన విగ్రహం.

మాధవి : ఎఱ్ఱన ఎవరి ఆస్థానంలో ఉండేవాడు తాతయ్యా?



తాతయ్య : ఎఱ్ఱన అద్దంకిని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థానంలో ఉండేవాడు. ఈ కవి 14వ శతాబ్దం వాడు. ఎఱ్ఱన హరివంశం, నృసింహ పురాణాలను కూడా వ్రాశాడు. ఆయనకు ప్రబంధ పరమేశ్వరుడు, 'శంభుదాసుడు' అనే బిరుదులున్నాయి.

మమత : తాతయ్యా! ఇక్కడ పచ్చిగడ్డి మీద కూర్చుందామా!
(ముగ్గురూ పచ్చిగడ్డి మీద కూర్చుంటారు)

తాతయ్య : మహాభారతాన్ని తెలుగులో వ్రాసిన ఈ ముగ్గురు కవులను కవిత్రయం అంటారు. పిల్లలూ ! మీకు భారత కథల పుస్తకాలు కొన్ని ఇస్తాను. వాటిని చదవండి.

మాధవి : ఇంకా విగ్రహాలు ఉన్నాయిగా తాతయ్యా ! వాటిని గురించి చెప్పవూ !

తాతయ్య : చీకటి పడుతోంది. ఇంటికి వెళ్దాం పదండి. ఈసారి వచ్చినప్పుడు మరికొన్ని విగ్రహాలను గురించి చెప్పుకుందాం.

## అభ్యాసం

I. అర్థాలు :

| | | | |
|---|---|---|---|
| విగ్రహం | = మట్టి, లోహం, రాయి వంటి వాటితో చేసిన బొమ్మ | | |
| ట్యాంక్ బండ్ | = చెరువు గట్టు | | |
| ముఖ్యుడు | = లెక్కింప తగినవాడు, ప్రధానమైనవాడు | ఆది | = మొదటి |
| ఆస్థానం | = కొలువు | సోమయాజి | = యజ్ఞం చేసినవాడు |
| కాంస్యం | = కంచు | మంత్రాంగం | = ఆలోచన |
| పర్వం | = భాగం | పాలుపంచుకొను | = భాగం పంచుకొను |

## II. క్రింది ఖాళీలను పూరించండి.

1. హుస్సేన్ సాగర్‌లో బుద్ధుని ................................................ కనబడుతుంది.
2. ................................................ లో పడవలు తిరుగుతున్నాయి.
3. ఆంధ్రదేశాన్ని పాలించిన రాజులలో ................................................ ముఖ్యుడు.
4. తింటే గారెలే తినాలి. వింటే ................................................ వినాలి.
5. నన్నయ్యను తెలుగులో ................................................ అంటారు.
6. ................................................ 11వ శతాబ్దం వాడు.
7. తిక్కన ................................................ చేశాడు.
8. తిక్కన ................................................ రామాయణం అనే మరో కావ్యం వ్రాశాడు.
9. ఎర్రన కూడా భారత రచనలో ................................................ పంచుకున్నాడు.
10. మీకు ................................................ కథల పుస్తకాలు కొన్ని ఇస్తాను.

## III. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో జవాబులు వ్రాయండి.

1. హుస్సేన్‌సాగర్‌లో ఎవరి విగ్రహం ఉన్నది ?
2. మహాభారతాన్ని సంస్కృతంలో ఎవరు వ్రాశారు ?
3. ఆదికవి అని ఎవరికి బిరుదు కలదు ?
4. ఎర్రన ఏ పర్వంలో సగభాగాన్ని వ్రాశాడు ?

## IV. సరైన సమాధానం గల అక్షరాన్ని బ్రాకెట్టులో వ్రాయండి.

1. మమత, మాధవిలు తాతయ్యతో కలిసి ఏ వారం ట్యాంక్‌బండ్ దగ్గరకు వెళ్ళారు ? ( )
   (క) మంగళవారం (గ) శనివారం (చ) ఆదివారం
2. ట్యాంక్‌బండ్ మీద మొదట ఎవరి విగ్రహం ఉన్నది ? ( )
   (క) నన్నయ్య (గ) శాలివాహనుడు (చ) తిక్కన
3. నన్నయ్య ఎవరి ఆస్థానంలో ఉండేవాడు ? ( )
   (క) రాజరాజనరేంద్రుడు (గ) మనుమసిద్ధి (చ) శాలివాహనుడు
4. ఎర్రన ఏ శతాబ్దం వాడు ? ( )
   (క) 13వ (గ) 11వ (చ) 14వ

## V. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. నన్నయ్య | ( ) | (క) | శంభుదాసుడు |
| 2. తిక్కన | ( ) | (గ) | ఆదికవి |
| 3. ఎర్రన | ( ) | (చ) | అద్దంకి |
| 4. ప్రోలయ వేమారెడ్డి | ( ) | (జ) | సోమయాజి |

VI. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. ప్రముఖులు : ..................................................

..................................................

2. వేగంగా : ..................................................

..................................................

3. పాలించిన : ..................................................

..................................................

4. యజ్ఞం : ..................................................

..................................................

VII. ఇతర వచనాలు వ్రాయండి.

1. విగ్రహాలు – ..................
2. ప్రముఖులు – ..................
3. గుళ్ళం – ..................
4. ఆస్థానం – ..................

VIII. వ్యతిరేకపదాలు వ్రాయండి.

1. ప్రముఖులు × ..................
2. చల్లని × ..................
3. ఎత్తు × ..................
4. వేగం × ..................

IX. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. ప్రముఖులు = .................................. , ..................................
2. అందం = .................................. , ..................................
3. రాజు = .................................. , ..................................
4. పాలించు = .................................. , ..................................

X. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. నన్నయ్య ఎవరి ఆస్థానంలో ఉండేవాడు ? ఆయన ఏఏ పర్వాలను వ్రాశాడు ?
2. తిక్కన గొప్పతనమేమిటి ?
3. తిక్కన ఎన్ని పర్వాలు వ్రాశాడు ? ఆయనకున్న బిరుదులేవి ?
4. ఎర్రన వ్రాసిన ఇతర గ్రంథాలేవి ? ఆయనకున్న బిరుదులేవి ?

## వ్యాకరణము

క్రింది సమాపక క్రియలను అసమాపక క్రియలుగా మార్చండి.

1. వ్రాశారు
2. విన్నారు
3. చెప్పాడు
4. రచించాడు
5. ఇస్తాను
6. చెప్పుకున్నారు
7. చదివారు
8. వెళ్ళాడు